



# హైదరాబాద్ వార్త

# పట్నమొచ్చిన పల్లె..!











**-భోగి మంటలతో సంక్రాంతి సంబరాలు**
**-చాలా వరకు ఊళ్లకు పయనమైనా తగ్గని సందడి**
**-ముత్యాల ముగ్గులతో కళకళలాడిన ముంగిళ్లు**
**-గ్రామ సీమలను తలపించిన మాదాపూర్, ఉప్పల్ శిల్పారామాలు**
**-ఆకట్టుకున్న డూడూ బసవన్నలు, హరిదాసుల కీర్తనలు**

హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త

నగరం పండగ శోభను సంతరించుకుంది. రంగు రంగుల రంగవల్లులు.గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, రేగి పండ్లతో నగరవాసులు సంక్రాంతికి స్వాగతం పలికారు. ఓ వైపు పెద్ద సంఖ్యలో సొంత ఊళ్లకు తరలివెళ్లినా.. ఇక్కడ ఉన్నవారు పండగ సంబరాల్లో మునిగిపోయారు.ఏ ఇంట్లో చూసినా పిండి వంటల ఘుమఘుమలు.. బంధువులు, ఆత్మీయుల హడావుడితో ఇంటింటా సంక్రాంతి శోభ సంతించుకుంది. సోమవారం భోగి మంటలు. డూడూ బసవన్నల విన్యాసాలు..హరిదాసుల కీర్తనలు..ముత్యాల ముగ్గులతో సంక్రాంతి శోభ వెల్లివిరిసింది. ఆనందాల హరివిల్లును తలపిస్తోంది. పర్వదిన పరవళ్లను ఇనుమడిస్తోంది.కళాధామమైన శిల్పారామంలో భోగి వైభోగాలను కళ్లకు కట్టారు. శిల్పారామంలో సంక్రాంతి సంబురాలు కనువిందు చేశాయి.హరిదాసులు, బుడబుక్కలు, జంగమదేవరలు, కొమ్మదాసరులు, సోదమ్మ, పిట్టల దొరలతో శిల్పారామం కళకళలాడింది. సంక్రాంతి సందడిని ద్విగుణీకృతం చేస్తోంది. నగర వీధులు, కాలనీల ముంగిళ్లన్నీ ముత్యాల ముగ్గులు, గొబ్బిళ్లతో కళకళలాడాయి. గంగిరెడ్డుల విన్యాసాలు ఆకట్టుకొంటున్నాయి. కొత్త అల్లుళ్లు అత్తారిళ్లలో సందడి చేశారు. కొత్తందాన్ని సంతరించుకుంది. సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. నాంపల్లి నుమాయిష్ ఎగ్జిబిషన్ సందర్శకులతో కిటకిటలాడింది.



నగర వాసులు పల్లెబాట పట్టడంతో నిర్మానుష్యంగా మారిన రోడ్లు

## చైనా మాంజా విక్రయదారులపై 107 కేసులు

హైదరాబాద్, జనవరి 13

ప్రభాతవార్త



నిషేధిత చైనా మంజాలపై నగర టాస్క్‌ఫోర్స్ విభాగం, స్థానిక పోలీసులతో కలిసి నాలుగు నెలల్లో 107 కేసులు నమోదు చేసిందని టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుధీంద్ర తెలిపారు. ఈ మేరకు సోమవారం టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ శ్రీనివాస్‌రావు విలేకరుల సమావేశంలో వవరాలను వెల్లడించారు. సింథటిక్ నైలాన్, గ్లాస్ కోటింగ్ తో తయారు చేసిన పతంగుల దారాలతో మనిషులతో పాటు జంతువులు, పక్షుల ప్రాణాలకు హాని జరుతుందని, ఈ నేపథ్యంలో చైనా మంజాలపై నిషేధం ఉందన్నారు.అయినా కూడా కొందరు వ్యాపారులు చైనా మంజాలను తెచ్చి విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే గత అక్టోబర్ నెల నుంచి ఈ నెల 13వ తేదీ వరకు నగరంలోని ఏడు జోన్లలో స్థానిక పోలీసులతో కలిసి 107 కేసులు నమోదు చేసి 148ని అరెస్ట్ చేసినట్లు వివరించారు. వీరి వద్ద నుంచి రూ. 90 లక్షల విలువైన 7334 చైనా మంజా బబ్బిన్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. చైనా మంజాలను ఎవరు కూడా వాడకూడదని సూచించారు.

## విద్యుత్‌ఘాతానికి గురై డిసిఎం డ్రైవర్ మృతి

**- డోర్ తీస్తుండగా ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి మంటలు**

**-ట్రాన్స్‌పార్మర్లకు కంచె వేయడంలో అధికారులు నిర్లక్ష్యం**

హైదరాబాద్ జనవరి13,ప్రభాతవార్త :



ప్రమాదానికి కారణమైన కంచె లేని ట్రాన్స్ ఫార్మర్

విద్యుత్‌ఘాతానికి గురై డిసిఎం డ్రైవర్ మృతి చెందిన సంఘటన మైలర్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు వివరాల ప్రకారం...మైలర్‌దేవ్‌పల్లి పరిధిలోని కాటేదాన్ పరిశ్రమక వాడలో డిసిఎం డ్రైవర్ రోడ్డు సైడ్‌కు ఆప్పి మూత్ర విసర్జనకు దిగాడు.అనంతరం మళ్లీ డిసిఎం ఎక్కే క్రమంలో డోర్ ట్రాన్స్ ఫార్మర్‌కు తగలడంతో ఒక్కసారిగా మంటలు చేలరేగడంతో డిసిఎం డ్రైవర్ అసద్ విద్యుత్‌ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చాన ఫలితం లేకపోవడంతో బాధిత కుటుంబంలో త్రీవ విషాధఛాయలు నెలకొన్నాయి.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యతోనే డ్రైవర్ మృతి**

రాజేంద్రనగర్ సర్కిలల్ పరిధిలోని పరిశ్రమిక వాడలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు కంచె వేయడంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంతో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే డ్రైవర్ ఆసద్ మృతి చెందాడని బాధిత కుటుంబ సభ్యులు,స్థానికులు ఆవేదన వ్యక్తం చేవారు.నిత్యం వందలంది వాహనాదా రులు ,పాదచారులు వెళ్లే దారిలో ట్రాన్స్ ఫార్మర్లకు అధికారులు కంచే వేయకకుండా నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారు.దింతో ట్రాన్స్‌ఫార్మర్లకు విద్యుత్ అధికారులు కంచెలు వేయాలని ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గంజాయిని స్వాధీనం చేసుకున్న రైల్వే పోలీసులు



గంజాయిని స్వాధీనం చేసుకున్న రైల్వే పోలీసులు

**కంటోన్మెంట్,జనవరి 13 ప్రభాతవార్త:**

గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని తరలిస్తున్న ఓ వ్యక్తిని రైల్వే జి.అర్.పి, అర్.పి.ఎఫ్.పోలీసులు అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి రూ.1.50 లక్షల విలువ చేసేసే 6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒడిసా రాష్ట్రానికి చెందిన అలీ ఖాన్ మహారా ష్ట దాదర్‌కు చెందిన జాయ్, వెస్ట్ బెంగాళ్‌కు చెందిన కోదా బాక్ స అనే వ్యక్తులు ముగ్గురు కలిసిసి బరంపుర్ నుంచి దాదర్,ముంబాయి, సికింద్రాబాద్ ప్రాంతాలకు రైళ్లలో గంజాయిని సరఫరా చేస్తున్నారు. సోమవారం ఉదయం విశాఖ ఎక్ స్ప్రెస్‌లో దిగిన కోదా బాక్ స వ్యక్తి గంజాయిని తీసుకొని వెళ్తుండగా జి.ఆర్.పి, ఆర్.పి.ఎఫ్.పోలీసులు అనుమానస్పదంగా తనిఖీ చేయగా 6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును జి.ఆర్.పి. ఇన్‌స్పెక్టర్ సాయి ఈ శ్వర్ గౌడ్, ఆర్.పి.ఎఫ్ ఇన్‌స్పెక్టర్ కరుణ మూర్తి, గోవింద రాజులు దర్యాప్తు చేసస్తున్నారు.

## పద పదవే గాలిపటమా







**-పరేడ్ గ్రౌండ్స్‌లో తీపి సంబరం**
**-మిఠాయిల ఘుమఘుమలు.. పతంగుల విన్యాసాలు**
**-19 దేశాలు, వివిధ రాష్ట్రాలకు చెందిన వెరైటీ స్వీట్లు**
**-గృహిణులు ఏర్పాటు చేసినవే ఎక్కువ**

**హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త**

భాగ్యనగరం మరోసారి విభిన్న సంస్కృతులను నమున్నతంగా ఆవిష్కరించింది. దేశ, విదేశాలకు చెందిన వివిధ రకాల మిఠాయిలు, వైవిధ్యభరితమైన పతంగుల విన్యాసాలతో కనువిందు చేసింది. సోమవారం సాంస్కృతిక, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో అంతర్జాతీయ స్వీట్ అండ్ కైట్స్ ఫెస్టివల్ ప్రారంభ మైంది.ఈ నెల 15వ తేదీ వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. వివిధ దేశాలకు చెందిన రంగురంగుల, వైవిధ్యభరితమైన పతంగు లు పరేడ్‌గ్రౌండ్స్ వేదికగా వినువీధుల్లో కనువిందు చేశాయి. ఇండో నేషియా, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, శ్రీలంక, కెనడా, కాంబోడియా, థాయ్‌లాండ్, దక్షిణ కొరియా, మలేషియా, వియత్నాం, ఇటలీ తదితర 19 దేశాలకు చెందిన సుమారు 47 మంది కైట్ ప్లేయర్స్,దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన మరో 50 మంది ఆటగాళ్లు పతంగులను ఎగురవేసేందుకు తరలివచ్చారు.

**తీపి సంబురం..**

ఈ సందర్బంగా వివిధ దేశాలు, వివిధ రాష్ట్రాలకు చెందిన స్టాళ్లలో విభిన్న రకాల స్వీట్లు సందర్శకుల నోరూరిస్తున్నాయి. నగరంలోని ప్రముఖ మిఠాయి దుకాణాలతో పాటు వివిధ రాష్ట్రాలు, దేశాలకు చెందిన స్వీట్లను ప్రదర్శనకు పెట్టారు. సుమధురమైన మిఠాయిల పరిమళాలతో పరేడ్ గ్రౌండ్ గుబాళిస్తోంది. ఇక్కడ మొత్తం 725 స్టాళ్లను ఏర్పాటు చేశారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన సుమారు 400 మంది గృహిణులు ఇళ్లలో తయారు చేసిన రకరకాల స్వీట్లతో వచ్చారు. 42 రకాల లడ్డూలు, 26 రకాల హల్వాలు, 24 రకాల పాయసం, ఖీర్, సుమారు 250 రకాల డ్రైస్వీట్స్, మరో 60 రకాల పానకాలు, మరో 125 రకాల ద్రవరూపంలో ఉన్న మిఠాయిలతో ప్రదర్శన కొలువు దీరింది.

**విదేశీ రుచులు..భారతీయ మిఠాయిలతో..**

అర్జెంటీనా, పాలస్తీనా, ఇరాన్, ఇథియోపియా, కజికిస్తాన్ తదితర దేశాలకు చెందిన స్వీట్లు ఉన్నాయి. ఆఫ్గానిస్తాన్‌కు చెందిన ఖత్లామా, ఖజోర్, కోలాఖాజీ తదితర వైరెటీలు, బ్రెజిల్ నుంచి చీజ్ కేక్, పుడియం, కురల్ డి మిహో, బ్రిగాడిరియో, బొలోడి పుదా, పకోక్కా, వంటి వెరైటీ స్వీట్లను ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ఇథియోపియా నుంచి దాబోకోలో రుచికరమైన బ్లాక్‌కాఫీ, టర్కీకి చెందిన సెకెరేర్, కల్బుర్బాస్క్, గాన్జియోనా, సుజోన్‌గ్వా వంటి అనేక రకాల వెరైటీలు కొలువుదీరాయి. జర్మనీ, ఫ్రాన్స్, దుర్కుమెనిస్తాన్ తదితర దేశాలకు చెందిన మరికొన్ని స్టాళ్లు కూడా ఉన్నాయి. కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమబెంగాల్, గోవా, మధ్యప్రదేశ్, హరియాణా తదితర రాష్ట్రాలకు చెందిన స్వీట్లు ప్రదర్శనకు తరలివచ్చాయి. సుఖిన్ లడ్డు, మోహన్ లడ్డు, కాయి హోలిగ్, గిల్లాంచి, మైసూర్ పాక్, బెల్లాన్ కుండా, బాదంపూరి, తంబిట్టు వంటి కర్ణాటక స్వీట్లు, పైనాఫిల్ పూడింగ్, కువైపిటీ బర్ఫీ, పెనోరి, పానక్, మెంతె పాయసం, రవ్వ లడ్డు, సుర్ణాలి, సోయ్ ఉబ్బతి, కుల్ఫీ ఫాలూద్, ఫీయార్, తోషా,మీటీ బుంది, మజూన్, తల్‌జీ లాయ్, తైరీ, లోలో వంటి రకరకాల స్వీట్లు ఉన్నాయి.

## తెలంగాణ తొలిదశ ఉద్యమనేత మర్రి చెన్నారెడ్డి

### తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి



మర్రి చెన్నారెడ్డి కి నివాళులర్పిస్తున్న తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

**ముషీరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** తెలంగాణ తొలిదశ ఉద్యమనేత డాక్టర్ మర్రి చెన్నారెడ్డి అని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. సోమవారం మర్రి చెన్నారెడ్డి జయంతి సందర్భంగా ఆయన ఘాట్ వద్ద పుష్ప గుచ్ఛం ఉంచి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన చెన్నారెడ్డి తెలంగాణ ఉద్యమంలో ఎందరో యువతకు ఆదర్శంగా నిలవటమే కాకుండా, మాలాంటి ఎందరో న్యాయవాదులకు స్ఫూర్తి నిచ్చారని అన్నారు.

## పార్టీ పునర్‌వైభవానికి కృషి చేద్దాం

### -టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్‌గౌడ్



టీడీపీలో చేరిన మైనారిటీ నాయకులు

**ముషీరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** పార్టీ పునర్వైభవానికై అందరం కలసి కట్టుగా పనిచేద్దామని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాంపల్లి తెలుగుదేశం నాయకులు ఎంఏ సిద్ధిక్ ఆధ్వర్యంలో పలువురు మైనారిటీ నేతలు టీడీపీలో చేరారు. వారిని పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం అరవింద్ కుమార్ గౌడ్, సాయిబాబాలు మాట్లాడుతూ యువతకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని, యువత తమదైన పాత్ర పోషించి ముందుకుసాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, విఠల్, కట్టరాములు, వినోద్, ఎస్ఎం లయాఖుద్దీన్, రబ్బాని పాల్గొన్నారు.

### ఇండ్లు లేని పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి : కొంతం దీపిక



ఎంపీ ఈటెల రాజేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మోండా కార్పోరేటర్ కొంతం దీపిక, బిజెపి నేత చిన్న వీరయ్య తదితరులు

**కంటోన్మెంట్,జనవరి 13 ప్రభాతవార్త:** రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో సంవత్సరాల తరబడి నివాసం ఉంటున్న ఇండ్లులేని నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్‌కు మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా కన్వీనర్ నందుల చిన్న వీరయ్య, బస్తీ నాయకులు రౌతు రాజయ్య, ఎస్.బాలనర్సింహ్మ, పి.రవి, ఎండి.బాషా, ఎన్.శేఖర్, నర్సయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వేల గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



ప్రదర్శన నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

**కంటోన్మెంట్, జనవరి 13 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణలో సుప్రీం కోర్టు తీర్పును ప్రతి ఒక్కరు గౌవించాలని కంటోన్మెంటు నియోజవర్గం ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి రొట్టెల సునీల్ మాదిగ అన్నారు. కంటోన్మెంట్‌లో లక్ష డప్పులు వేల గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎం. విజయరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ బస్తి నాయకులు పరశురాములు, తాటికాయల యేసురత్నం, సుంచు బాలనరసింహ, తాడూరి అంజయ్య, భాస్కర్, లింగం, అశోక్, వెంకటయ్య కంసాని బాబు, జాన్, శివ, రవి, ప్రశాంత్‌లు పాల్గొన్నారు

### పర్వదినాలు మన సంస్కృతిని భావి తరాలకు అందిస్తాం

### - మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్ ముదిరాజ్



మణికొండ మున్సిపాలిటీలో ముగ్గుల పోటీలను తిలకిస్తున్న చైర్మన్ నరేందర్ ముదిరాజ్.

**నార్సింగి, జనవరి 13 ప్రభాతవార్త :** పర్వదినాలు మన సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాలకు అందిస్తాయని మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల విజేతలకు చైర్మన్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ హిందువులు జరుపుకునే ప్రతీ పర్వదినం వెనుకాల ఓ ఆరోగ్య సంబంధమైన రహస్యం దాగి ఉంటుందన్నారు. బోనాలు, బతుకమ్మ, దసరా, ఉగాది, సంక్రాంతి ఇలా అన్ని పర్వదినాలు మన ఆరోగ్యంను కాపాడుకునేందుకు ఉపకరిస్తాయన్నారు. ఇళ్లముందు ఆవు పేడతో సాంపిడి వేయడం, ముగ్గులు వేయడం, ఇంటికి మామిడాకులతో తోరణాలు కట్టడంలో కూడా సైన్స్ దాగుందన్నారు. ఆవు పేడలో, ముగ్గులో, మామిడాకులలో సూక్ష్మ క్రిములను నాశనం చేసే శక్తి ఉందని ఆధునిక శాస్త్రవేత్తలు సైతం అంగీకరించారన్నారు. ప్రతీ ఒక్కరూ ఎవరి సంస్కృతిని వారు ఆచరిస్తూనే, ఇతరుల సంస్కృతిని గౌరవించాలని తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో పెద్ద ఎత్తున బాలికలు, యువతులు పోటీ పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పుర ప్రముఖులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు,లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయంతం చేయాలి : ఆసునీల్ మాదిగ



రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

**కంటోన్మెంట్,జనవరి 13 ప్రభాతవార్త:** ఎసీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని సు ప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం ఎసీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 7వ తేదీన హైదరాబాద్‌లో తలపెట్టనున్న వేల గొంతులు, లక్షడప్పుల కార్యక్రమాన్ని విజయంతం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మోండా డివిజన్‌లోని రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన ర్యాలీకి ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి రొట్టెల సునీల్ మాదిగ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో న్యాయం,ధర్మం ఉందన్నారు. అంబేద్కర్ కల్పించిన ఎస్సీ రిజర్వేషన్లను 59 ఉప కులాలు లబ్ధి పొందేందుకు వర్గీకరణ చేపట్టాలన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగ చేపట్టిన వెయ్యి గొంతులు,లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయంతం చేసేందుకు ప్రతి మాదిగ బిడ్డ ఎస్సీ ఉపకులాలందరు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు పరశరాములు, తాటి కాయల యేసు రత్నం, సుంచు బాల నర్సింహ్మ, తాదూరి అంజయ్య, భాస్కర్, లింగం, అశోక్, వెంకటయ్య, జోడి బ్రదర్స్, కంసాని బాబు, జాన్, నరిసింగ్, కె.బాబు, హరిక్రిష్ణ, శివ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో ప్రసాదరావు కళా ఖండాలు



ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారిని సత్కరిస్తున్న హర్ ఆర్ట్ గ్యాలరి నిర్వాహకులు యం.డి పివిఎస్.ప్రసాదరావు, డైరెక్టర్ ,డా కమల ప్రసాదరావు

**చిక్కడపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:** ప్రముఖ హస్త కళాకారిణి డా.పాశం కమల ప్రసాదరావు సృష్టించిన కళా ఖండాలు అంతర్జాతీయ స్థాయి లో వున్నాయని ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. సోమవారం ప్రముఖ హస్త కళాకారిణి డా.పాశం కమల ప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హర్‌ఆర్ట్ గ్యాలరీని సందర్శించిన సందర్భంగా డాక్టర్ కె.వి.రమణాచారిని సత్కరించారు. డా.పాశం కమల ప్రసాదరావు సృష్టించిన వైవిధ్యభరిత,అద్భుత హస్త కళారీతులు,ఎందరో మహిళలకు ఆదర్శమని అన్నారు. ఆర్ట్ గాలరి కళారూపాలను తిలకించిన రమణాచారి కమల ప్రసాదరావు సృష్టించిన కళా ఖండాలు అంతర్జాతీయ స్థాయి లో వున్నాయని కొనియాడారు. తనకు జరిగిన సన్మానికి ఆర్ట్ గాలరి పాలక వర్గానికి ధన్య వాదాలు ,కళా కారిణి కి రమణాచారి అభినందనలు తెలిపారు కార్యక్రమంలో హర్ ఆర్ట్ గ్యాలరి ప్రజాసంబంధాల చైర్మన్ సంస్కృతిరత్న డా. కె .ధర్మారావు, హర్ ఆర్ట్ గ్యాలరి కమిటీ అధ్యక్షులు అమరకాంత రెడ్డి ,ఉపాధ్యక్షులు కరుణాకర్,కార్యదర్శి మహిపాల్ రెడ్డి ,సంయుక్త కార్యదర్శి శ్రీనివాస రావు, కిన్నెర రఘురాం, సమైక్య భారతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానందుని బోధనలు, భావాలు ముందు తరానికి అందించాలి : మధుసూదనాచారి



ప్రసంగిస్తున్న తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి

**చిక్కడపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:** భారతీయ యువతను అద్భుతంగా ప్రభావితం చేసిన స్వామి వివేకానందుని బోధనలు, భావాలు ముందు తరానికి అందించాలని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి పేర్కొన్నారు. సోమవారం మహేష్ చంద్ర చారిటబుల్ ట్రస్టు మరియు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభ లోని కళా వెంకట దీక్షితులు కళావేదిక నందు స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా అవార్డు గ్రహీతలు నర్ల సురేష్, డాక్టర్ నల్లతీగ శ్రీనివాసాచార్యులు, డాక్టర్ రాధ కుసుమ, మిరియాల లక్ష్మి, ఆమంచ అంజయ్య, వీణ సింగ్, రసపుత్ర రజని, దాసరి వంశీ కుమార్, కుండా భాస్కర్, ఆలియా భాను, డాక్టర్ మేడిశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్.మధుసూధన్ రావులను " స్వామి వివేకానంద స్ఫూర్తి అవార్డు" శాలువా, మొమెంటో, మాల, ప్రశంసాపత్రం, మెడల్ తో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమానికి సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో సినీ దర్శకులు డాక్టర్ నిట్టల గోపాల కృష్ణ, రిటైర్డ్ డిప్యూటి రిజిస్ట్రార్ ఎస్. వేణుగోపాల శర్మ, నిర్వాహకులు కె.మురళీమోహన్ రాజు, ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ కన్సల్టెంట్ వి.వి.మహేశ్వర రావు, కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

### మాదిగల అభ్యున్నతికి అహర్నిశలు కష్టపడతా : శంకర్ మాదిగ



ఎమ్మార్పీఎస్ ఖానాపూర్ గ్రామ కమిటీ నూతన కార్యవర్గం దృశ్యం

**నార్సింగి, జనవరి 13 ప్రభాతవార్త :** మాదిగల అభ్యున్నతికి అహర్నిషలు కష్టపడుతానని ఖానాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షులు పెద్దపులి శంకర్ మాదిగ పేర్కొన్నారు. సోమవారం గండిపేట మండల ఇంచార్జి పొట్లగారి గణేష్ ఆధ్వర్యంలో ఖానాపూర్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఖానాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పెద్దపులి శంకర్ మాదిగ, అధికార ప్రతినిధిగా ఎర్రోళ్ల ర్పకాశ్ మాదిగ, ఉపాధ్యక్షులుగా డప్పు రవీందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా రామేశ్వరం పోచయ్య, కార్యదర్శిగా గడ్డం రాజు మాదిగ, కోశాధికారిగా లింగంపల్లి ఆనంద్, ప్రచార కార్యదర్శిగా కొండకళ్ల కృష్ణ మాదిగ, సభ్యులుగా చిట్కరి యాదయ్య, రామేశ్వరం నర్సింగరావ్, డప్పు కృష్ణ, సమన్ మాదిగలను ఎంపిక చేశారు. ఈ ఎంపిక కార్యక్రమానికి మాజీ సర్పంచ్ రామేశ్వరం నర్సిహ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపులి కృష్ణలు ముఖ్య అతిథిలుగా వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాలుగా ఉన్న మాదిగలంతా ఐక్యంగా ఉంటేనే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతామన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో మరింత మంది మాదిగలు రాణించాల్సిన అవసరం ఉందన్నారు. నిరుపేద మాదిగ విద్యార్థుల ఉన్నత విద్యలకు చేయూతనిచ్చేందుకు సిద్దంగా ఉన్నామని వివరించారు.

### గాలిపటాలను అందజేసిన కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్



సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలను అందచేస్తున్న కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

**అఫ్జల్‌గంజ్,జనవరి 13 ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమవారం జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాలు బిజెపి నాయకులతో కలిసి గాలిపటాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చంద్రశేఖ ర్,మయూర్,అమర్‌సింగ్,రఘు కాంబ్లె, రాజ్ కుమార్, మహేష్, నర్సింగ్, రవి,సందీప్ తదితరులు పాల్గొన్నారు

### వైభవోపేతంగా గోదా సమేత రంగనాథస్వామి కల్యాణం

**చిక్కడపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:** చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాస వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో భాగంగా సోమవారం ఆలయంలో గోదా సమేత రంగనాథస్వామి కళ్యాణం ఆలయం వ్యవస్థాపక వంశీయుడు జి.రాజేంద్రనాథ్ కుమారుడు జి.శ్రీనాథ్‌గౌడ్, ఈవో అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 14న మకర సంక్రమణ పర్వదినోత్సవం సందర్భంగా ఉత్తరాయ పుణ్యకాలం, 15న కనుమ పండుగ సందర్భంగా ఉదయం 11 గంటలకు గోదాఅమ్మవారి కరినోము ఉత్సవాలుంటాయని, భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించాలన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామి కృపకు పాత్రులు కావాలన్నారు.

### వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో గోదాకల్యాణం



గోదా కళ్యాణోత్సవాన్ని నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి జనవరి 13 ప్రభాతవార్త:** ధనుర్మాసోత్సవాల సందర్భంగా వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాల సందర్భంగా గోదాకళ్యాణం సోమవారం రాత్రి వైభవోపేతంగా నిర్వహించారు. లయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ సుధాకర్, ఈవో మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

### మకర సంక్రాంతి రోజు ముగియనున్న అన్నదాన కార్యక్రమం



బాస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న అన్నదాన కమిటి సభ్యులు ఎన్.జగదీష్‌గుప్త

**అఫ్జల్‌గంజ్,జనవరి 13ప్రభాతవార్త:** భాగ్యనగర్ అయ్యప్పసేవా సమితి ఆధ్వర్యంలో ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా శబరిమలై అయ్యప్పస్వామి ధర్మనం కోసం వచ్చిన అయ్యప్పస్వాములకు అన్నదానం చేస్తున్నారు.శబరిమలైలోని నీలక్కల్‌లో ప్రత్యేక అన్నదాన శిభిరాన్ని ఏర్పాటు చేసి గత వారం రోజులనుంచి అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తున్నట్లు భాగ్యనగర్ అయ్యప్పసేవా సమితి అన్నదాన సబ్ కమిటి ప్రతినిధులు ఎన్.జగదీష్, కె.రాజు, ఎం.శ్రీనివాస్,నర్సింగ్‌లు తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... బాస్‌అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణగురుస్వామి,ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి రాకేష్‌కోశాధికారి అనిల్‌నాయర్,కె.రాజేశ్వర్‌లపర్యవేక్షణలో బాస్ కార్యాలయం సన్నిధానంలో సుమారు 41రోజుల పాటు మాల ధరించి అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు అన్నదానం చేయడం కూడా జరిగిందన్నారు.దాతలు ఇచ్చిన నిత్యావసర సరుకులను ప్రత్యేకలారీలో నీలక్కల్‌కు తరలించి అక్కడ ఏడు రోజులుగా అల్పాహారం,అన్నప్రసాద పంపిణి చేస్తున్నట్లు వివరించారు.ప్రస్తుత తరుణంలో ట్రావన్‌కోబోర్డు భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితికి అన్నదానం చేసే అవకాశం కల్పించడం ఎంతో సంతోషదాయకమన్నారు.గత పదహారు సంవత్సరాల నుంచి అన్నదానం చేస్తున్నట్లు చెప్పారు.అన్ని దానాల కన్న అన్నదానం గొప్పదనిపేర్కొన్నారు. ప్రతిరోజు 50వేలమంది అయ్యప్పస్వాములకు అన్నదానం చేస్తున్నామన్నారు.14వ జనవరితో ముగిస్తుందన్నారు.ఈ సమావేశంలో అన్నదానం సబ్ కమిటి ప్రతినిధులు విజయేందర్‌రెడ్డి,నర్సింగ్, నరేష్‌పటేల్,కృష్ణ,వై.అశోక్ కుమార్,ఎం.శ్రీనివాస్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత చైనీస్ మాంజాపై స్పెషల్ డ్రైవ్



చైనా మంజాపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ తదితరులు

**చిక్కడపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:** నిషేధిత చైనీస్ మాంజాపై స్పెషల్ డ్రైవ్, విక్రయించడం రవాణా చేయడం కోసం పాల్పడుతున్న వారి పట్ల చట్టపరంగా తీసుకుంటామని చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ హెచ్చరించారు. సోమవారం పోలీసుస్టేషన్ పరిధిలోని నెహ్రూనగర్, పాలమూరుబసీ, జవహర్‌నగర్‌లో పతంగులు ఎగురవేస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోలీసులు వివరించారు. అనంతరం పతంగులు విక్రమిస్తున్న షాపులను తనిఖీలు చేసి చైనా మంజా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చైనీస్ మాంజాను నిషేధించడం జరిగిందని, చైనీస్ మాంజా ఉపయోగం వల్ల చాలా ప్రమాదం అని, వీటిని విక్రయించినా, వినియోగించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాపిడితో పూసిన సింథటిక్ నైలాన్ స్ట్రింగ్ పౌడర్డ్ గ్లాస్ లేదా మెటల్ వంటి పదార్థాలు, ప్రజల భద్రతకు గణనీయమైన నష్టాలను కలిగిస్తాయని, వన్యప్రాణులు, పర్యావరణం. అనేక ప్రాంతాలలో నిషేధాలు ఉన్నప్పటికీ, దాని లభ్యత, గాలిపటాల పండుగలు ఇతర కార్యక్రమాల సమయంలో ఉపయోగించడం తీవ్రమైన ఆందోళనలను పెంచుతూనే ఉంటాయన్నారు. ఇప్పటికే స్థానిక నివాసితులు, మాంజా కొనుగోలు చేసే వినియోగదారులతో అనేక అవగాహన సమావేశాలు నిర్వహించామన్నారు.



బుద్వేల్ రైల్వే స్టేషన్‌లో బోగి మంటల వద్ద యువకుల సందడి

## అన్ని కుల మతాల వారు కలిసి మెలిసి ఉండాలి

### -ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సుధాకర్



బహుమతులు అందిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.సుధాకర్

**చిక్కడపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:** ముగ్గులలో కలిసి వున్న రంగుల లాగానే మన దేశం లో వున్న అన్ని కుల మతాల వారు కలిసి మెలిసి ఉంటేనే అందం అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.సుధాకర్ అన్నారు. చిక్కడపల్లి లో సూర్యనగర్ బస్తిలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ రంగవల్లులకు బహుమతులు అందించే కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ డి.సుధాకర్ బహుమతులు అందించి ప్రసంగించారు. ఈ పోటీలకు న్యాయవాది యమునా గౌడ్, మంజుశ్రీ, రతనారావు, డాక్టర్ లక్షానాయుడు లు జడ్జీలు గా వ్యావహ రించారు. డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ పండుగలు మనలో అందరిలో ఆత్మీయ భావం ఒకరి నొకరు అర్థం చేసుకోవడానికి ఉపయోగ పడాలే కాని మతాలను విడదీయడానికి కాదని అన్నారు. సంక్రాంతి పండుగను అందరు ఆనందంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా గాలిపటాలను ఎగురవేసే వారు జాగ్రత్తగా ఉండాలని కోరారు. .ఆప్ మహిళా నాయకురాలు అడ్వకేట్ యమునా గౌడ్,జావీద్ షరీఫ్, సురేందర్, ఎస్ యెన్ రెడ్డి, ఆహేసాన్ అబ్బాస్, అజీం, లాక్షా నాయుడు, విశాలి, అర్షిత, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

## ఐకాన్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**నాంపల్లి, జనవరి 13 ప్రభాతవార్త :** వివిధరంగాల్లో సమాజంలో అత్యుత్తమ సేవలందిస్తున్న సామాజిక దృక్పథం కలిగిన వారి నుండి ఐకాన్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ దరఖాస్తులు కోరుతున్నట్లు విలేకరులకు సంస్థ అధ్యక్షురాలు డా. సరోజిని అమ్మ తెలిపారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సంస్థ ఆధ్వర్యంలో 20వ ఉదయం సోమవారం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో వివేకానంద ఐకాన్ అవార్డ్స్, రెబల్‌స్టార్ కృష్ణంరాజు, నందమూరి తారక రామారావు, బాక్సర్ మహమ్మద్‌అలీ ఐకాన్ అవార్డులను ప్రదానం చేస్తారని పేర్కొన్నారు. ఈ అవార్డులకు సంఘ సంస్కర్తలు, నటులు, ఉపాధ్యాయులు, రైతులు, విద్యావేత్తలు, ఉద్యమకారులు, కళాకారులు, సాహితీవేత్తలు, న్యాయవాదులు, కులవృత్తులు, టీవి కళాకారులు, పండితులు, పురోహితులు, పర్యావరణవేత్తలు, దర్శక నిర్మాతలు, ప్రొఫెసర్లు, వివిధ మాస్టర్లు తదితర అన్ని కళలు రంగాల్లో నైపుణ్యం కలిగినవారు అర్హులను ఆమె పేర్కొన్నారు.

## జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులుగా పత్తి సతీష్

**కుత్బుల్లాపూర్, జనవరి 13 ప్రభాతవార్త** భారతీయ జనతాపార్టీ మేడ్చెల్ మల్కాజ్‌గిరి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా చింతల్ డివిజన్‌కు చెందిన పత్తిసతీష్ నియమితులయ్యారు. ఈసందర్భంగా చింతల్ డివిజన్ వివేకానంద నగర్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ నిరంతరం పార్టీకి కట్టుబడి పనిచేసిన వారికి మంచిగుర్తింపు కేవలం భారతీయ జనతాపార్టీలోనే లభిస్తుందన్నారు. పార్టీలో క్రింది స్థాయి నుండి గుర్తింపు లభిస్తుందనడానికి తాను జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికకావటమే నిదర్శనమన్నారు. పార్టీ బలోపేతానికి నిరంతరం కృషిచేస్తానని తెలిపారు. తనకు ఇంతటి గుర్తింపు వచ్చిందన్నారు.

### చైనా మాంజా విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు : సిఐ రాంబాబు



మాంజాను తనిఖీ చేస్తున్న ముషీరాబాద్ సీఐ రాంబాబు

**ముషీరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని ముషీరాబాద్ సీఐ రాంబాబు హెచ్చరించారు. సోమవారం ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు పతంగుల షాపులలోని మాంజాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నగర పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు మాంజా షాపులలో తనిఖీలు చేపట్టామని, చైనా మాంజా వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్న కారణంగా దానికి ఎవరూ విక్రయించకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తే పోలీసులకు తెలియచేయాలని సూచించారు. ఈ తనిఖీల లో ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### యువతకు పతంగులను పంపిణీ చేసిన సంతోష్ రెడ్డి



యువతకు పతంగులను పంపిణీ చేస్తున్న సైనికులు సంతోష్ రెడ్డి

**నాచారం, జనవరి 13 ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మాజీ సైనికులు కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి సంతోష్ రెడ్డి, ఎస్ఎస్ఎస్ యువసేనా ఆధ్వర్యంలో యువతకు వందలాది పతంగులను ఉచితంగా పంపిణీ చేశారు. నాచారం వైజయంతి థియేటర్, హెచ్ఎంటీ కమాన్ వద్ద పతంగులను పంపిణీ చేశారు. యువకులు ఇండ్లపై పతంగులను ఎగురవేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పండుగను ప్రశాంతంగా, సంతోషంతో జరుపుకోవాలని కోరారు.

## మంద జగన్నాథం మృతి తీరని లోటు



**అత్తాపూర్ జనవరి13,ప్రభాతవార్త :** మాజీ పార్లమెంటు సభ్యులు మంద జగన్నాథం మృతి రాష్ట్రానికి తీరని లోటు అన్ని అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సోమవారం అంబేద్కర్ చౌరస్తా లో డాక్టర్ బాబు జగ్జీవన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు పచ్చ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లో మంద జగన్నాథం మృతికి సంతాపం తెలిపారు.ఆయన చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంద జగనాథ్ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యాసారం శంకర్రావు మాదిగ, అడ్వకేట్ దేశాల భూపాల్ గారు, వీర్లపల్లి నవీన్ కుమార్ వైస్ ప్రెసిడెంట్, పత్యారా నరసింహ, గొడుగు సంజీవ, మల్కారం రాములు, తిరుమల సంతోష్ , సునిగంటి పెంటయ్య ప్రీతం రాజు పచ్చ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు .



సంక్రాంతి సంబురాలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు బుద్ధోలు శ్రీరాములు, ఏర్పుల కుమార్, రాజు, విజయ్‌రెడ్డి తదితరుల దృశ్యం.

## శ్రీ అండాల్ నిలయంలో ఘనంగా శ్రీ గోదాదేవి కళ్యాణం

- పాల్గొన్న నిర్వాహకులు లక్ష్మీదేవి



శ్రీ గోదాదేవి కళ్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు, చిత్రంలో లక్ష్మీదేవి, రూపాదేవి తదితరులు

**మలక్ పేట, జనవరి 13, ప్రభాతవార్త:** ముసారాంబాగ్ లో ని శ్రీ అండళ్ నిలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా భోగి పండుగ, శ్రీ గోదాదేవి కళ్యాణం తదితర పూజా కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై శ్రీ గోదాదేవి కళ్యాణాన్ని తిలకించారు. అదేవిధంగా సాయంత్రం తిరుప్పావై ఫల శృతి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు లక్ష్మీదేవి, రూపా దేవిలు మాట్లాడుతూ... ధనుర్మాస ఉత్సవాలు డిసెంబరు 16వ తేదీన ప్రారంభం అయ్యాయని, జనవరి 13వ తేదీ సోమవారం వరకు కొనసాగాయని వివరించారు. ప్రతిరోజు సాయంత్రం శ్రీమాన్ ఉభయ వేదాంతి చించాపట్టణం జగన్మోహనచార్య స్వామి వారి చే ప్రవచన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ప్రతిరోజు పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించడం జరిగిందని వివరించారు.

## ఘనంగా శ్రీ గోదా రంగనాధుల కళ్యాణం



శ్రీ గోదా రంగనాధుల కల్యాణంలో భక్తులు

**వనస్థలిపురం. జనవరి.13.ప్రభాతవార్త :** వనస్థలిపురం డివిజన్ లోని జనప్రియ హోమ్స్ కాలనీలో గల శ్ర గోదా పద్మావతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన సోమవారం శ్రీ గోదా రంగనాధుల కల్యాణం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం అన్న ప్రసాదవితరన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ పి.వి. నరసింహా రావు,మహేష్ బాబు, దుర్గా ప్రసాద్,నాగేశ్వరరావు, సాంబశివరావు, శాంత శ్రీ ,విజయ లక్ష్మీ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలు



ఏ.పి.ఆర్.క్రిస్టల్ అవెన్యూలో ముగ్గులను తిలకిస్తున్న మహిళలు

**వనస్థలిపురం. జనవరి.13.ప్రభాతవార్త.** సంక్రాంతి పండుగ సందర్భంగా బి.ఎన్. రెడ్డి.నగర్ డివిజన్ లోని ఏ.పి ఆర్.క్రిస్టల్ అవెన్యూ లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మహిళలు ఎంతో ఉత్సహం గా పాల్గొని రంగు రంగుల ముగ్గులను వేసి తమ ప్రతిభను చాటారు. ముగ్గుల ను పరిశీలించిన న్యాయ నిర్ణేతలు మొదట బహుమతి ని సౌజన్య, రెండవ బహుమతి ని శిరీష, మూడవ బహుమతి ని స్వప్న శ్రీకాంత్ లు దక్కించుకున్నట్లు తెలిపారు. మిగిలిన 10 మంది కన్సోలేషన్ బహుమతులు పొందారు. జనవరి 26. గణతంత్ర దినోత్సవం రోజున విజేతలకు బహుమతులు అందజేస్తామని అసోసియేషన్ అధ్యక్షుడు పి.వి.వి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఏం. అశోక్ లు తెలిపారు.

## నూతన అధ్యక్షుడిని సత్కరించిన కార్పొరేటర్



జయప్రకాష్‌ను సన్మానిస్తున్న ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జనవరి 13 ప్రభాతవార్త:** బీజేపీ గడ్డిఅన్నారం డివిజన్ అధ్యక్షుడిగా రెండవసారి దాసరి జయప్రకాష్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం వివేకానందనగర్‌కాలనీ బస్టాండ్ వద్ద ఆదివారం జరిగిన అభినందన సభలో జయప్రకాష్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గడ్డిఅన్నారం డివిజన్ బిజెపి నాయకులు, కార్యకర్తలందరి ఏకాభిప్రాయంతో బిజెపి రాష్ట్ర పార్టీ నిబంధనలను అనుసరించి నియామకాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు చిలకూరి రామ్‌రెడ్డి, మురళి, నగేష్, కేశవ్‌నాయక్, రూప్ల, సందీప్, శివరామ్, షైక్‌ఉమర్, రాజేశ్వరి, రాఘవరెడ్డి, చిలకూరి మధుసూదన్‌రెడ్డి, ధనరాజ్, రత్నం, భీష్మాచారి, దినేష్, హర్ష, గిరీష్, హరీష్, సిద్ధార్థ్, రాహుల్, వంశీ, శశాంక్, టీంకు, రామ్ పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి దేవాలయంలో వైభవంగా ధనుర్మాస వేడుకలు



పూజలు నిర్వహిస్తున్న పండితులు

**ఎల్.బి.నగర్, జనవరి 13 ప్రభాతవార్త:** ధనుర్మాస వేడుకలు అష్టలక్ష్మి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా నెలరోజులుగా ఉత్సవాలు వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణ మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో పూజిస్తున్నారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణ మధ్య జరుగుతున్న వేడుకలను తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా కరవైగళ్ పాశురము శ్రీకృష్ణ భగవానికి గోదాదేవికి నిరాటోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# హరిహర క్షేత్రంలో ఘనంగా శ్రీ గోదాదేవి కళ్యాణం

**మలక్ పేట , జనవరి 13, ప్రభాతవార్త :** మలక్ పేట పల్టన్ లోని శ్రీ హరిహర క్షేత్రం మైసమ్మ దేవాలయంలో శ్రీ గోదాదేవి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున దేవాలయానికి విచ్చేసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి శ్రీ గోదాదేవి కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ సూగురు రమేష్ మాట్లాడుతూ శ్రీ హరి హర క్షేత్రం మైసమ్మ దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని వివరించారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ప్రతిరోజు ఉదయం 6:30 నుంచి ఆరాధన అలంకారము, ధనుర్మాస అర్చనలు, నివేదన, ఉదయం 7 గంటలకు తిరుప్పావై ప్రబంధ సేవా కాలము, మంగళ శాసనము, పాసుర విన్నపము, తీర్థ ప్రసాద గోష్టి తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో జోషి మార్తాండ రావు, దేవాలయం అర్చకులు మంగళగిరి శ్రీనివాసచార్యులు, కాసుల



శ్రీ గోదా దేవి కళ్యాణాన్ని నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

చంద్రశేఖర శర్మ, మధు, దేవాలయం సభ్యులు శెట్టి విజయకుమార్, సరాపు శ్రీహరి, వనం సత్యేందర్, రోడ్డ రమేష్, రేణు అగర్వాల్, పారిజాతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో ఘనంగా శ్రీ గోదా రంగనాయక స్వామి వారి కళ్యాణం

**సైదాబాద్, జనవరి 13 ప్రభాతవార్త:** చారిత్రక నేపథ్యం కలిగి రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా విరాజిల్లుతున్న కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో సోమవారం శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణాన్ని భక్తజన సందోహం మధ్య ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసోత్సవాలలో భాగంగా చివరి రోజయిన సోమవారం శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ గోదా రంగనాయక స్వామి వారి కళ్యాణ విశిష్టతను తెలియజేశారు. దేవాలయ పాలక మండలి మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి సుమిత దంపతులు స్వామి వారి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీ గోదా రంగనాయక స్వామి వారి కళ్యాణాన్ని భక్తి శ్రద్ధలతో తిలకించి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా దేవాలయ



శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

కార్యనిర్వాహణాధికారి లావణ్య ఎప్పటికప్పుడు సిబ్బందికి సూచనలు చేస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్‌లో అలరించిన రంగవల్లి పోటీలు

**ఎల్.బి.నగర్, జనవరి 13 ప్రభాతవార్త:** నాగోల్ తెలంగాణ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సంఘము అధ్యక్షులు దప్పు వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో సంగం సంక్షేమ భవనం వద్ద ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్దఎత్తున హాజరై రంగురంగుల ముగ్గులను వేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నాగోల్ గ్రామ మాజీ సర్పంచ్ గోల్కొండ మైసయ్య, టీపీసీసీ రాష్ట్ర ప్రచాకమిటి కోఆర్థినేటర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, నాగోల్ పోలీస్ ఇన్స్పెక్టర్ సూర్యనాయక్ హాజరై ముగ్గులను పరిశీలించారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు వారు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే గుర్తుకు వచ్చేది హరిదాసులు, గొబ్బెమ్మలు, ముగ్గులు, భోగి మంటలు అని, ప్రతి తెలుగువాడు చేసుకునే అతిపెద్ద పండుగ సంక్రాంతిని, ప్రతి ఇల్లు సంతోషాలతో జరుపుకోవాలని అష్టఐశ్వర్యాలతో తులతూగాలని అన్నారు. సంక్రాంతి పర్వదినం విశేషం, పండుగ ఎందుకు వచ్చింది, దాని ఉద్దేశం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో దప్పు వెంకటేష్, దప్పు నర్సింహారాజు, నాగోల్ అంబేద్కర్ సంఘ



ముగ్గులను పరిశీలిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, మాజీ సర్పంచ్ గోల్కొండ మైసయ్య

అధ్యక్షులు దప్పు వినోద్‌కుమార్, ప్రధానకార్యదర్శి కత్తుల అనిల్, సగ్గు వేణు, పిలయిపల్లి నర్సినీగ్, కొమ్ము బాబు, ఎడ్ల రాజేష్, మాలేల శ్రీకాంత్, కొమ్ము శ్రీకాంత్, చిత్రం సాయి, దప్పు నవకిశోర్, మహిళాలు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు పంపిణీ : ఎమ్మెల్యే



ఉప్పల్‌లో పతంగులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

**ఉప్పల్, జనవరి 13 ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలో చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్‌లో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్‌తో కలిసి పలువురికి పతంగులు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు హాని కలిగించే చైనా మాంజాను ఉపయోగించవద్దని సూచించారు. సంక్రాంతి పండుగను ఆనందోత్సవాలో జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు ముశ్యం శ్రీనివాస్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎ.కొండల్‌రెడ్డి, అన్న బాలకృష్ణ, నిరంజన్‌చారి, సుక్క కిరణ్, సాయిరాజ్, మహేందర్, పంగ మహేందర్‌రెడ్డి, కడిగె శేఖర్, మేడిపల్లి నవీన్‌చారి, ఓంకార్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యదేవుని ఆలయంలో గోదారంగనాధుల కల్యాణం



తలంబ్రాలు సమర్పిస్తున్న ఆలయ కమిటి నేతలు

**రామంతాపూర్, జనవరి 13 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని శ్రీ రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో సోమవారం గోదా రంగనాధుల స్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటి ట్రస్టీ కోట్ల నరసింహారెడ్డి, ఆలయ కార్యనిర్వహక కార్యదర్శి విజయభారతి, శంకర్ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో సోమవారం స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి ఆలయంలో పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు తిరుతాచార్యులు, శేషాచార్య, సీతారామ అచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణం నిర్వహించారు. ధనుర్మాసంలో విష్ణుడికి ప్రీతికరమైన మాసమని, ఈ మాసంలో పూజలు చేస్తే పుణ్యఫలం దక్కుతుందని వారు అభిప్రాయపడ్డారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటి నేతలు, భక్తులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు



ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న కాలనీ అధ్యక్షుడు కృష్ణ.

**వనస్థలిపురం. జనవరి.13.ప్రభాతవార్త :** బి. ఎన్. రెడ్డి.నగర్ డివిజన్లోని శ్రీ వెంకటేశ్వర కాలనీ లో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు పి.కృష్ణ ఆద్వర్యం లో నిర్వహించిన ఈ పోటీలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేశారు. పోటీలలో పాల్గొన్న మహిళల్లో ప్రణయ ప్రధమ,పి.శ్రీలత రెండవ, రజిత మూడవ,రాణి నాల్గవ, సింధు 5 స్థానాల్లో నిలిచారు. విజేతలకు కాలనీ అధ్యక్షుడు పి.కృష్ణ బహుమతులు అందజేశారు.

## ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో ఘనంగా భోగి వేడుకలు



ఉప్పల్ స్టేడియంలో భోగి మంటలు వేసి సంబరాలు చేసుకుంటున్న వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

**ఉప్పల్, జనవరి 13 ప్రభాతవార్త :** ఉప్పల్ మున్సిపల్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్టేడియంలో భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి రఘురాములు, కార్యదర్శి వి.తిరుపతిరెడ్డి, బి.దాస్‌గౌడ్, ఎం. మోహన్‌రెడ్డి, జి.రవీందర్‌రెడ్డి,జాజుల నగేష్‌గౌడ్, మల్లారెడ్డి, బి.భుజంగం, వెంకటేశ్వర్లు, శ్రీనివాసాచారి, అన్న బాలకృష్ణ, జి.సత్యరాజ్‌గౌడ్, కడిగె శేఖర్, నిరంజన్‌చారి, అల్వాల నాగరాజు, మేడిపల్లి నవీన్‌చారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. భోగి పండుగను ఆనందోత్సవాలో చేసుకోవాలని వారు సూచించారు. సంక్రాంతి సందర్భంగా ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నిత్యం వాకింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడిగా వెంకటేశ్

### -పార్టీని మరింత బలోపేతం చేస్తా

**అత్తాపూర్ జనవరి12,ప్రభాతవార్త :** బిజెపిని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తానని అత్తాపూర్ డివిజన్ బిజెపి నూతన అధ్యక్షుడుగా సులిగే వెంకటేశ్ పేర్కొన్నారు.సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయం నుండి అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులుగా హైదర్ గూడకు చెందిన సులిగే వెంకటేశ్‌ను ప్రకటించింది.మొదట బీజేపీ వార్డ్ అధ్యక్షునిగా డివిజన్ కార్యదర్శిగా డివిజన్ మీడియా సెల్ కన్వీనర్ గా రాజేంద్రనగర్ సర్కిల్ మీడియా ఇన్చార్జి గా జిల్లా యువ మొర్చ కార్యదర్శిగా జిల్లా ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి పార్టీకి సేవలు అందించారు. ఇవ్వన్నీ పరిశీలించిన రాష్ట్ర జిల్లాల నాయకత్వం ఈ అవకాశం ఇవ్వడం జరిగింది.అనంతరం సులిగె వెంకటేశ్ మాట్లాడుతూ ..పార్టీ ఇచ్చిన బాధ్యతను తుచా తప్పకుండా పటిస్తూ అంకిత భావ తో పని చేస్తానని సీనియర్‌లకు గౌరవిస్తూ వాళ్ళ సూచనలు సలహాలు స్వీకరిస్తూ పార్టీ పెద్దల ఆశీస్సులతో క్రమశిక్షణ పాటిస్తూ అందరినీ కలుపుకపోతు అత్తాపూర్ డివిజన్‌ను గ్రేటర్ లోనే అత్యంత బలమైన కంచుకోటగా పటిష్టపరుస్తానని నాకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల శక్తి కేంద్రం మరియు బూత్ అధ్యక్షులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**అత్తాపూర్ జనవరి12,ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలను అలవర్చుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.సోమవారం విజయవాడ కనకదుర్గ అమ్మవారిని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ పండితులు ఎమ్మెల్యే కి వేద ఆశీర్వచనాలు ఇచ్చారు.ఈ సందర్భ

## ట్రేడర్స్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులుగా తులసి శ్రీనివాస్, మార్గం రమేష్

**ఎల్.బి.నగర్, జనవరి 13 ప్రభాతవార్త:** గడ్డిఅన్నారం ట్రేడర్స్ అసోసియేషన్ 45వ వార్షికోత్సవ సందర్భంగా నూతన కమిటీని సలహాదారులు క్రిష్ణప్రసాద్, చక్రధర్ రావు ఆధ్వర్యంలో నియామకం జరిగింది. అధ్యక్షునిగా తులసి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా మార్గం రమేష్, కోశాధికారిగా వి.శ్రీనివాస్ బాబు, ఇద్దరు సలహాదారులు, 16 మంది కార్యవర్గ సభ్యులు నియామకమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రో డ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి హాజరై మాట్లాడుతూ ట్రేడర్స్ అసోసియేషన్‌కు మేము కూడా సభ్యులమే అన్నారు. గత 45సంవత్సరాలుగా ట్రేడర్ అసోసియేషన్‌తో సంబంధాలు ఉన్నాయని, కొన్ని సంవత్సరాలుగా దిల్‌సుఖ్‌నగర్ మెట్రోస్టేషన్ కింద అప్రోచ్ రోడ్ లేక దుకాణదారులకు వ్యాపారాలు లేక మూసివేసే పరిస్థితికి వచ్చిందని సుమారు 400 మంది తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ట్రేడర్ అసోసియేషన్ సభ్యులను తీసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గరికి వెళ్లి మెట్రో ఎండితో మాట్లాడి 24 గంటల్లో మెట్రోస్టేషన్ కింద రోడ్డు తెరిపించి సమస్య పరిష్కరించామన్నారు. ట్రేడర్ సభ్యులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడంలో తాను ముందుంటానని హామీ ఇచ్చారు. చాలారోజుల తరువాత పాత మిత్రులం దరిని కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడర్స్ అసోసియేషన్ సభ్యులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## శ్రీ వెంటేశ్వరస్వామి ఆలయంలో గోదారంగనాధుల కల్యాణం

**ఉప్పల్, జనవరి 13 ప్రభాతవార్త :** ఉప్పల్ స్వరూప్‌నగర్‌లోని శ్రీ కరిగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం గోదా రంగనాధుల స్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు శ్రీమాన్ శ్రీనివాసాచార్యులు, ప్రధానాచార్యులు శ్రీమాన్ వెంకటేశ్వరాచార్యులు, శ్రీనాద్ అచార్యులు ఆధ్వర్యంలో ఆలయంలో ఉత్సవాలు



శ్రీ కరిగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో గోదారంగనాధుల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు దృశ్యం.

నిర్వహించారు. గోదా రంగనాధుల కల్యాణోత్సవం సందర్భంగా ఆలయంలో సర్వంగా సుందరంగా అలంకరణ చేశారు. వేదమంత్రోచ్చరణాలతో స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు



ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో బోనాలు సమర్పిస్తున్న ఆలయ కమిటి నేతలు

**ఉప్పల్, జనవరి 13 ప్రభాతవార్త :** సంక్రాంతి సందర్భంగా ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం వెలుగు గుట్ట శ్రీ భ్రమరాంభిక మల్లికార్జునస్వామి, ఎల్లమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారుడు శ్రీకాంత్ కురుమ బృందం ఒగ్గు కథ వినిపించారు. డోల్లు, నృత్యాలు చేస్తూ ఊరేగింపు జాతరగా నిర్వహించారు. కురుమలు సంక్రాంతి ఐలేను, కొమరెల్లి మల్లన్నకు బోనాలు వండి కుటుంబ సభ్యులకు సమర్పించారు. స్వామి వారికి నైవేద్యం బోనాలు పెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గొరిగె కృష్ణ, గొరిగె మల్లేష్, పెద్ద మల్లేష్, ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షుడు చిందం వెంకటేష్, బర్ల కృష్ణ, సలహాదారుడు జన్ని రఘు, సోము జంగయ్య, బాలమణి, గొరిగె ఐలేష్, బాల మహేష్, ఎర్ర శ్రీనివాస్, కర్రె శ్రీనివాస్, శాగ పెంటయ్య, కె.సత్యనారాయణ, బట్కిరి మంజుల,ముత్యంగారి రాకేష్, ఐలేఉష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో భోగి సంబరాలు



ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో భోగి సంబరాలు నిర్వహిస్తున్న సిఐ లక్ష్మి మాధవి తదితరులు

**ఉప్పల్, జనవరి 13 ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సందర్భంగా ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మి మాధవి ఆధ్వర్యంలో సోమవారం భోగి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ లక్ష్మి మాధవి ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ లక్ష్మిమాధవి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలో చేసుకోవాలని, ప్రయాణించే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా వాహనదారులకు సీటు బెల్ట్ ధరించడం, హెల్మెట్ ధరించడం, నిబంధనలు పాటించడంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ఎస్ఐలు, కానిస్టేబుల్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు



ఉప్పల్ మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు దృశ్యం.

**ఉప్పల్, జనవరి 13 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో సోమవారం సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా సోమవారం హరిదాసులు, గంగిరెద్దులు, పిట్టల దొర, ఎరుకుల సాని, బుడబుక్కల, జంగమదేవరులు సందడి చేశారు. మధ్యాహ్నం నుంచి సందర్శకులకు పాటలు, విన్యాసాలతో అలరించారు. సుందరి రవి చంద్ర శిష్య బృందం భరత నాట్య ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. భోగి పండుగ సందర్భంగా చిన్నారులకు భోగి పళ్ల ఉత్సవం చేశారు.

# ముగిసిన కరణ్‌బాగ్ శ్రీ మల్లన్న స్వామి జాతర



బోనాలు తీసుకువస్తున్న మహిళలు

**సైదాబాద్, జనవరి 13 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్ కరణ్‌బాగ్‌లోని శ్రీ మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో భాగంగా చివరి రోజు సోమవారం సాయంత్రం శ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీ నల్ల పోచమ్మ, శ్రీ మహంకాళి అమ్మవార్లకు మహిళలు బోనాలు, వడిబియ్యం సమర్పించారు. ఈ నెల 11న ప్రారంభమైన కరణ్‌బాగ్ మల్లన్న స్వామి జాతర 13వ తేదీన బోనాల సమర్పణతో ముగిసింది. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఒగ్గు పూజారి సూరయ్య బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ మల్లన్న స్వామి జాతరకు తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవాలయ కార్యనిర్వాణాధికారి వి.ఎన్.వి.సత్యనారాయణ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగిన చర్యలు తీసుకున్నారు.